క్లుప్తంగా

సుధారాణి ప్రచారం

వావిలాల(తిరువూరు): ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రకటించిన మేనిఫెస్టోలోని వాగ్దానాల గురించి పట్టించుకోని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి వాగ్దానాలతో ప్రజలను వంచించాలని చూస్తున్నారని కృష్ణా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి విమర్శించారు. తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నల్లగట్ల స్వామిదాసుకు మద్దతుగా ఆయన సతీమణి సుధారాణి తిరువూరు మండలం వావిలాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీని నమ్మితే నట్టేట ముంచుతారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే జనరంజక పాలన

రెడ్డిగూడెం: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన సాధ్యమని రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. రాఘవాపురం గ్రామంలోని పద్దమ్మ తల్లి ఆలయంలో మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును, ఎంపీగా కేశినేని ని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీకి నివాళి

తిరువూరు: మహాకవి శ్రీశ్రీ జయంతి కార్యక్రమం స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ చిత్రపటానికి విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ రచనల విశిష్టత, సమాజంలో చైతన్యవంతం చేసిన కవితలను జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ వివరించారు. స్థానిక ప్రతినిధులు రాంప్రదీప్, సుదర్శన్, సుధాకర్ పాల్గొన్నారు.

నర్సులు నిస్వార్థ సేవకులు

జూపూడి(ఇబ్రహీంపట్నం): వైద్య రంగంలో నర్సులు నిస్వార్థంగా సేవలు అందిస్తారని నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణ మూర్తి అన్నారు. జూపూడి నిమ్రా నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైటింగ్ ఓత్ టేకింగ్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకుని సేవలు చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు అందించారు. మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

- 2014లో ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు చేయలేదు
- 99 శాతం హామీలు అమలు చేసిన సీఎం జగన్
- విశ్వసనీయతకు మారుపేరుగా జగన్ పాలన
- విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని



ప్రచారం చేస్తున్న కేశినేని నాని, నల్లగట్ల స్వామిదాసు

ఎ.కొండూరు: ఎన్నికల్లో గెలుపుకోసం చంద్రబాబు ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మరని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. మండలంలోని గొల్లమందల, కుమ్మరికుంట్ల, రేపూడి తండా, రేపూడి, ఎ.కొండూరు తండా, మంత్రీయ తండా, కృష్ణారావుపాలెం గ్రామాల్లో మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి ఆయా గ్రామాల్లో అభిమానులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. కేశినేని నాని మాట్లాడుతూ 2014లో 660 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. 2024లో చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న హామీలు అమలు చేయలేదని, ప్రజలను మోసం చేయటానికి చంద్రబాబు అబద్ధపు హామీలతో వస్తున్నాడని, ప్రజలు ఓటు అనే ఆయుధంతో టీడీపీ కూటమికి బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు కూటమి మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలు చేయలేరని, అందుకే మేనిఫెస్టోలో మా గుర్తు పెట్టవద్దని బీజేపీ వారు చెబితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫొటోలతోనే మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడు స్వామిదాసుకు, ఎంపీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గొల్లమందల గ్రామం అంటే నాకు చాలా ఇష్టమని, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేశానన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన వారందనికి పథకాలు అందించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనాడు చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశాడని గుర్తుచేశారు. టాటా ట్రస్టు ద్వారా ఎన్నో సేవలు అందించిన ఎంపీ అభ్యర్థి కేశినేని నానిని మూడోసారి ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు

మండలంలోని గొల్లమందల గ్రామంలో సుమారు 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు టి. వెంకటేశ్వర రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కలసాని చెన్నారావు, ఎంపీటీసీలు రజని, బి. కేసియా, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

జగన్ హయాంలోనే బీసీల అభ్యున్నతి



వట్టిగుడిపాడులో యాదవుల ఆత్మీయ సమావేశంలో గోరుముచ్చు గోపాల్ యాదవ్

ఆగిరిపల్లి: రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి సీఎం జగన్ పాలనలోనే ప్రారంభమైందని నూజివీడు నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి గొరుముచ్చు గోపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం ఈదులగూడెం, కృష్ణవరం, వట్టిగుడిపాడులో యాదవులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బీసీలను దశాబ్దాలుగా చంద్రబాబు ఓటు బ్యాంకుగా వాడుకున్నారని గోపాల్ యాదవ్ ఆరోపించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సామాజిక న్యాయం ఆచరణలో చూపించిన గొప్ప నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. బీసీలకు 50 శాతం కంటే ఎక్కువ పదవులు కట్టబెట్టారని తెలిపారు. యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఏలూరు ఎంపీ అభ్యర్థిగా సునీల్ కుమార్ యాదవ్‌కు అవకాశం కల్పించిన ఘనత జగనన్నదే అన్నారు. నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావును, ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్ కుమార్ యాదవ్‌లను భారీ మెజార్టీతో గెలిపించుకొంటేనే సంక్షేమం, అభివృద్ధి పేదలకు అందుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. జెడ్పీటీసీ సభ్యులు పిన్నిబోయిన వీరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజన కుమారి, మండల ఉపాధ్యక్షుడు రవి శేఖర్, నాయకులు గోళ్ల ఇస్సాకు, చింతపట్ల మాధవరావు, జి.హనుమంతరావు, వాకా సక్కేశ్వరరావు వు, సూరి ప్రకాష్‌రావు, చిమట సీతారామయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓట్లేయండి

ఇబ్రహీంపట్నం: గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలును చూసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠ, కుమార్తె భవానీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో వీరులపాడు జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తిసాజన్య, పార్టీ నాయకులతో కలిసి వేర్వేరుగా విస్తృత ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాలు మరలా అమలు జరగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులు కేశినేని నాని, మానాన్న సర్నాల తిరుపతిరావులను గెలిపించాలని వారు కోరారు. నాయకులు మేడపాటి నాగిరెడ్డి, నిడుముక్కల శివశంకరరావు, నల్లమోతు సుభాష్, రాయపూడి వెంకటరావు, మిక్కిలి శరభయ్య, గుంజా శ్రీనివాస్, నాగరాజకుమారి, పోరంకి శ్రీనివాసరాజు, కోలకాని శ్రీనివాసరావు, జానీషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలి

నియోజకవర్గ ఎన్నికల అధికారి సంపత్‌కుమార్

మైలవరం: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి. సంపత్‌కుమార్ అన్నారు. మైలవరం తహసీల్దార్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం మైలవరం నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికలు సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ర్యాలీలు, బహిరంగ సభలు, వాహనాలపై ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రచారం తదితర ప్రతి అంశంలోనూ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక అకౌంట్ ప్రారంభించాల్సి ఉంటుందని చెప్పారు. ఇతర అభ్యర్థులను కించపర్చేలా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. పలు సూచనలు చేశారు.

హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబు



నూజివీడు పదో వార్డులో ప్రచారం చేస్తున్న చంటినాయన

నూజివీడు: ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని, అందుకే ఆయన ఇచ్చే హామీలను ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటినాయన) అన్నారు. పట్టణం పదో వార్డులో మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలోని ప్రజలకు దాదాపు రూ.1,600 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారని వివరించారు. వైఎస్సార్ సీపీకి అండగా నిలిస్తే రెట్టింపు సంక్షేమం, మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. వైఎస్సార్ సీపీతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. మంచి చేస్తేనే ఓటేయమని అడుగుతున్న దమ్మున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. చంద్రబాబు ఇచ్చే హామీలను నెరవేర్చాలంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోదని, దివాలా తీయడం ఖాయమని, ఆయన చెప్పేవి సూపర్ సిక్స్ కాదని, ఆరు మోసాలని గమనించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ మీర్ అంజద్‌ఆలీ, ముస్లిం మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ గబ్బర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల కోటమ్మ, కోటగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి ముఖం చాటేసిన వసంత

బాధితులు నిలదీస్తారనే భయంతో గైర్హాజరు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మైలవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమావేశానికి ముఖం చాటేశాడు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరుకాలేదు. గతంలో వసంత వెంకట కృష్ణప్రసాద్ ఇన్‌చార్జీలుగా నియమించుకున్న తన అనుచరులు అధికారం అడ్డుపెట్టుకుని అనేక మందిని మోసం చేశారు. మోసపోయిన బాధితులు పారిశ్రామిక వేత్తల సమావేశంలో నిలదీయాలని సమావేశం జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. బాధితుల విషయం ముందుగా తెలుసుకున్న వసంత పోలీసులను ఆశ్రయించాడు. ఆత్మీయ సమావేశం స్థలానికి రెండు వాహనాల్లో చేరుకున్న పోలీసులు బాధితుల విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల సూచనలతో సమావేశానికి హాజరు కాకుండానే వసంత నేరుగా జి.కొండూరు మండలంలో ప్రచారానికి వెళ్లారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన పారిశ్రామిక వేత్తలు రాత్రి 7.30 గంటల వరకు వేచి చూసి వెనుతిరిగారు. వసంత పారిపోయారని అక్కడి వారు చర్చించుకున్నారు.





క్లుప్తంగా

సుధారాణి ప్రచారం

వావిలాల(తిరువూరు): ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రకటించిన మేనిఫెస్టోలోని వాగ్దానాల గురించి పట్టించుకోని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి వాగ్దానాలతో ప్రజలను వంచించాలని చూస్తున్నారని కృష్ణా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి విమర్శించారు. తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నల్లగట్ల స్వామిదాసుకు మద్దతుగా ఆయన సతీమణి సుధారాణి తిరువూరు మండలం వావిలాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీని నమ్మితే నట్టేట ముంచుతారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే జనరంజక పాలన

రెడ్డిగూడెం: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన సాధ్యమని రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. రాఘవాపురం గ్రామంలోని పద్దమ్మ తల్లి ఆలయంలో మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును, ఎంపీగా కేశినేని ని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీకి నివాళి

తిరువూరు: మహాకవి శ్రీశ్రీ జయంతి కార్యక్రమం స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ చిత్రపటానికి విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ రచనల విశిష్టత, సమాజంలో చైతన్యవంతం చేసిన కవితలను జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ వివరించారు. స్థానిక ప్రతినిధులు రాంప్రదీప్, సుదర్శన్, సుధాకర్ పాల్గొన్నారు.

నర్సులు నిస్వార్థ సేవకులు

జూపూడి(ఇబ్రహీంపట్నం): వైద్య రంగంలో నర్సులు నిస్వార్థంగా సేవలు అందిస్తారని నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణ మూర్తి అన్నారు. జూపూడి నిమ్రా నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైటింగ్ ఓత్ టేకింగ్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకుని సేవలు చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు అందించారు. మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

- 2014లో ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు చేయలేదు
- 99 శాతం హామీలు అమలు చేసిన సీఎం జగన్
- విశ్వసనీయతకు మారుపేరుగా జగన్ పాలన
- విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని



ప్రచారం చేస్తున్న కేశినేని నాని, నల్లగట్ల స్వామిదాసు

ఎ.కొండూరు: ఎన్నికల్లో గెలుపుకోసం చంద్రబాబు ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మరని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. మండలంలోని గొల్లమండల, కుమ్మరికుంట్ల, రేపూడి తండా, రేపూడి, ఎ.కొండూరు తండా, మంత్రీయ తండా, కృష్ణారావుపాలెం గ్రామాల్లో మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి ఆయా గ్రామాల్లో అభిమానులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. కేశినేని నాని మాట్లాడుతూ 2014లో 660 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. 2024లో చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న హామీలు అమలు చేయలేదని, ప్రజలను మోసం చేయటానికి చంద్రబాబు అబద్ధపు హామీలతో వస్తున్నాడని, ప్రజలు ఓటు అనే ఆయుధంతో టీడీపీ కూటమికి బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు కూటమి మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలు చేయలేరని, అందుకే మేనిఫెస్టోలో మా గుర్తు పెట్టవద్దని బీజేపీ వారు చెబితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫొటోలతోనే మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడు స్వామిదాసుకు, ఎంపీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గొల్లమండల గ్రామం అంటే నాకు చాలా ఇష్టమని, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేశానన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన వారందనికి పథకాలు అందించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనాడు చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశాడని గుర్తుచేశారు. టాటా ట్రస్టు ద్వారా ఎన్నో సేవలు అందించిన ఎంపీ అభ్యర్థి కేశినేని నానిని మూడోసారి ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు

మండలంలోని గొల్లమండల గ్రామంలో సుమారు 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు టి. వెంకటేశ్వర రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కలసాని చెన్నారావు, ఎంపీటీసీలు రజని, బి. కేసియా, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

జగన్ హయాంలోనే బీసీల అభ్యున్నతి



వట్టిగుడిపాడులో యాదవుల ఆత్మీయ సమావేశంలో గోరుముచ్చు గోపాల్ యాదవ్

ఆగిరిపల్లి: రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి సీఎం జగన్ పాలనలోనే ప్రారంభమైందని నూజివీడు నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర కార్యదర్శి గౌరుముచ్చు గోపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం ఈదులగూడెం, కృష్ణవరం, వట్టిగుడిపాడులో యాదవులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బీసీలను దశాబ్దాలుగా చంద్రబాబు ఓటు బ్యాంకుగా వాడుకున్నారని గోపాల్ యాదవ్ ఆరోపించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సామాజిక న్యాయం ఆచరణలో చూపించిన గొప్ప నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. బీసీలకు 50 శాతం కంటే ఎక్కువ పదవులు కట్టబెట్టారని తెలిపారు. యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఏలూరు ఎంపీ అభ్యర్థిగా సునీల్ కుమార్ యాదవ్‌కు అవకాశం కల్పించిన ఘనత జగనన్నదే అన్నారు. నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావును, ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్ కుమార్ యాదవ్‌లను భారీ మెజార్టీతో గెలిపించుకొంటేనే సంక్షేమం, అభివృద్ధి పేదలకు అందుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. జెడ్పీటీసీ సభ్యులు పిన్నిబోయిన వీరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజన కుమారి, మండల ఉపాధ్యక్షుడు రవి శేఖర్, నాయకులు గోళ్ల ఇస్సాకు, చింతపట్ల మాధవరావు, జి.హనుమంతరావు, వాకా సక్కేశ్వరరావు వు, సూరి ప్రకాష్‌రావు, చిమట సీతారామయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓట్లేయండి

ఇబ్రహీంపట్నం: గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలును చూసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠ, కుమార్తె భవానీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో వీరులపాడు జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తిసౌజన్య, పార్టీ నాయకులతో కలిసి వేర్వేరుగా విస్తృత ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాలు మరలా అమలు జరగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులు కేశినేని నాని, మానాన్న సర్నాల తిరుపతిరావులను గెలిపించాలని వారు కోరారు. నాయకులు మేడపాటి నాగిరెడ్డి, నిడుముక్కల శివశంకరరావు, నల్లమోతు సుభాష్, రాయపూడి వెంకటరావు, మిక్కిలి శరభయ్య, గుంజా శ్రీనివాస్, నాగరాజకుమారి, పోరంకి శ్రీనివాసరాజు, కోలకాని శ్రీనివాసరావు, జానీషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలి

నియోజకవర్గ ఎన్నికల అధికారి సంపత్‌కుమార్

మైలవరం: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి. సంపత్‌కుమార్ అన్నారు. మైలవరం తహసీల్దార్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం మైలవరం నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికలు సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ర్యాలీలు, బహిరంగ సభలు, వాహనాలపై ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రచారం తదితర ప్రతి అంశంలోనూ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక అకౌంట్ ప్రారంభించాల్సి ఉంటుందని చెప్పారు. ఇతర అభ్యర్థులను కించపర్చేలా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. పలు సూచనలు చేశారు.

హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబు



నూజివీడు పదో వార్డులో ప్రచారం చేస్తున్న చంటినాయన

నూజివీడు: ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని, అందుకే ఆయన ఇచ్చే హామీలను ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటినాయన) అన్నారు. పట్టణం పదో వార్డులో మంగళవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలోని ప్రజలకు దాదాపు రూ.1,600 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారని వివరించారు. వైఎస్సార్ సీపీకి అండగా నిలిస్తే రెట్టింపు సంక్షేమం, మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. వైఎస్సార్ సీపీతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. మంచి చేస్తేనే ఓటేయమని అడుగుతున్న దమ్మున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. చంద్రబాబు ఇచ్చే హామీలను నెరవేర్చాలంటే రాష్ట్ర బడ్జెట్ సరిపోదని, దివాలా తీయడం ఖాయమని, ఆయన చెప్పేవి సూపర్ సిక్స్ కాదని, ఆరు మోసాలని గమనించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ మీర్ అంజద్‌ఆలీ, ముస్లిం మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ గబ్బర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల కోటమ్మ, కోటగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి ముఖం చాటేసిన వసంత

బాధితులు నిలదీస్తారనే భయంతో గైర్హాజరు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మైలవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమావేశానికి ముఖం చాటేశాడు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరుకాలేదు. గతంలో వసంత వెంకట కృష్ణప్రసాద్ ఇన్‌చార్జీలుగా నియమించుకున్న తన అనుచరులు అధికారం అడ్డుపెట్టుకుని అనేక మందిని మోసం చేశారు. మోసపోయిన బాధితులు పారిశ్రామిక వేత్తల సమావేశంలో నిలదీయాలని సమావేశం జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. బాధితుల విషయం ముందుగా తెలుసుకున్న వసంత పోలీసులను ఆశ్రయించాడు. ఆత్మీయ సమావేశం స్థలానికి రెండు వాహనాల్లో చేరుకున్న పోలీసులు బాధితుల విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల సూచనలతో సమావేశానికి హాజరు కాకుండానే వసంత నేరుగా జి.కొండూరు మండలంలో ప్రచారానికి వెళ్లారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన పారిశ్రామిక వేత్తలు రాత్రి 7.30 గంటల వరకు వేచి చూసి వెనుతిరిగారు. వసంత పారిపోయారని అక్కడి వారు చర్చించుకున్నారు.

క్లుప్తంగా

సుధారాణి ప్రచారం

వావిలాల(తిరువూరు): ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రకటించిన మేనిఫెస్టోలోని వాగ్దానాల గురించి పట్టించుకోని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి వాగ్దానాలతో ప్రజలను వంచించాలని చూస్తున్నారని కృష్ణా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి విమర్శించారు. తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నల్లగట్ల స్వామిదాసుకు మద్దతుగా ఆయన సతీమణి సుధారాణి తిరువూరు మండలం వావిలాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీని నమ్మితే నట్టేట ముంచుతారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే జనరంజక పాలన

రెడ్డిగూడెం: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన సాధ్యమని రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. రాఘవాపురం గ్రామంలోని పద్దమ్మ తల్లి ఆలయంలో మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా సర్నాల తిరుపతిరావును, ఎంపీగా కేశినేని ని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీకి నివాళి

తిరువూరు: మహాకవి శ్రీశ్రీ జయంతి కార్యక్రమం స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీశ్రీ చిత్రపటానికి విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ రచనల విశిష్టత, సమాజంలో చైతన్యవంతం చేసిన కవితలను జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ వివరించారు. స్థానిక ప్రతినిధులు రాంప్రదీప్, సుదర్శన్, సుధాకర్ పాల్గొన్నారు.

నర్సులు నిస్వార్థ సేవకులు

జూపూడి(ఇబ్రహీంపట్నం): వైద్య రంగంలో నర్సులు నిస్వార్థంగా సేవలు అందిస్తారని నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణ మూర్తి అన్నారు. జూపూడి నిమ్రా నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైటింగ్ ఓత్ టేకింగ్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకుని సేవలు చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు అందించారు. మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

- 2014లో ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు చేయని చంద్రబాబు
- 99 శాతం హామీలు అమలు చేసిన సీఎం జగన్
- విశ్వసనీయతకు మారుపేరుగా జగన్ పాలన
- విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని


ప్రచారం చేస్తున్న కేశినేని నాని, నల్లగట్ల స్వామిదాసు

ఎ.కొండూరు: ఎన్నికల్లో గెలుపుకోసం చంద్రబాబు ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మరని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. మండలంలోని గొల్లమందల, కుమ్మరికుంట్ల, రేపూడి తండా, రేపూడి, ఎ.కొండూరు తండా, మంత్రీయ తండా, కృష్ణారావుపాలెం గ్రామాల్లో మంగళవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి ఆయా గ్రామాల్లో అభిమానులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. కేశినేని నాని మాట్లాడుతూ 2014లో 660 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. 2024లో చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న హామీలు అమలు చేయలేడని, ప్రజలను మోసం చేయటానికి చంద్రబాబు అబద్ధపు హామీలతో వస్తున్నాడని, ప్రజలు ఓటు అనే ఆయుధంతో టీడీపీ కూటమికి బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు కూటమి మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలు చేయలేరని, అందుకే మేనిఫెస్టోలో మా గుర్తు పెట్టవద్దని బీజేపీ వారు చెబితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫొటోలతోనే మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడు స్వామిదాసుకు, ఎంపీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గొల్లమందల గ్రామం అంటే నాకు చాలా ఇష్టమని, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేశానన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన వారందనికి పథకాలు అందించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనాడు చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశాడని గుర్తుచేశారు. టాటా ట్రస్టు ద్వారా ఎన్నో సేవలు అందించిన ఎంపీ అభ్యర్థి కేశినేని నానిని మూడోసారి ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు

మండలంలోని గొల్లమందల గ్రామంలో సుమారు 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్యగనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు టి. వెంకటేశ్వర రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కలసాని చెన్నారావు, ఎంపీటీసీలు రజని, బి. కేసియా, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావు


గణపవరంలో ప్రచారం చేస్తున్న తిరుపతిరావు, స్రవంతిరెడ్డి

కనిమెర్ల తండా(మైలవరం): పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం కనిమెర్ల తండాలో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కనిమెర్ల తండాలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని చెప్పారు. కీర్తిరాయునిగూడెం, కనిమెర్ల తండాలలో తిరుపతిరావుకు గ్రామస్తుల నుంచి ఘనస్వాగతం లభించింది. ర్యాలీగా గ్రామంలోకి ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

గణపవరంలో..

ప్రతి ఒక్కరికీ మంచి జరగాలన్నదే జగనన్న ధ్యేయమని తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం గణపవరం గ్రామంలో దివంగత మహానేత వైఎస్సార్ మేనల్లుడు యువరాజ్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచ్ స్రవంతిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి సతీమణితో కలిసి మంగళవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతిరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ముందుగా చంద్రాల గ్రామం శివారు టి. గన్నవరంలో ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓట్లేయండి

ఇబ్రహీంపట్నం: గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలును చూసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తనయుడు మణికంఠ, కుమార్తె భవానీ విజ్ఞప్తి చేశారు. తిరుపతిరావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో వీరులపాడు జెడ్పీటీసీ అమర్లపూడి కీర్తిసౌజన్య, పార్టీ నాయకులతో కలిసి వేర్వేరుగా విస్తృత ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాలు మరలా అమలు జరగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులు కేశినేని నాని, మానాన్న సర్నాల తిరుపతిరావులను గెలిపించాలని వారు కోరారు. నాయకులు మేడపాటి నాగిరెడ్డి, నిడుముక్కల శివశంకర రావు, నల్లమోతు సుభాష్, రాయపూడి వెంకట రావు, మిక్కిలి శరభయ్య, గుంజా శ్రీనివాస్, నాగరాజకుమారి, పోరంకి శ్రీనివాసరాజు, కోలకాని శ్రీనివాసరావు, జానీషరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలి

నియోజకవర్గ ఎన్నికల అధికారి సంపత్‌కుమార్

మైలవరం: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి. సంపత్‌కుమార్ అన్నారు. మైలవరం తహసీల్దార్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం మైలవరం నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికలు సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ర్యాలీలు, బహిరంగ సభలు, వాహనాలపై ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రచారం తదితర ప్రతి అంశంలోనూ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక అకౌంట్ ప్రారంభించాల్సి ఉంటుందని చెప్పారు. ఇతర అభ్యర్థులను కించపర్చేలా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మరికొన్ని సూచనలు చేశారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి

వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు


కొండపర్వలో స్వామిదాసుకు హారతులు పడుతున్న మహిళలు

తాతకుంట్ల (విస్సన్నపేట): అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ రావాలని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మండలంలోని కొండపర్వ, తాతకుంట్ల పంచాయతీలలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో స్వామిదాసుకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. తాతకుంట్ల పంచాయతీ మిట్టగూడెంలో స్వామిదాసు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల్లో విశ్వసనీయతను చాటుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ఇచ్చిన హామీలకు మించి ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించి, పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేశారని చెప్పారు. నాడు – నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారని చెప్పారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఆలోచించి ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టారన్నారు. రైతులకు, మహిళలకు ఎన్నో పథకాలను అమలు చేశారని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశారని విమర్శించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి ముఖం చాటేసిన వసంత

బాధితులు నిలదీస్తారనే భయంతో గైర్హాజరు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మైలవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ పారిశ్రామికవేత్తల ఆత్మీయ సమావేశానికి ముఖం చాటేశాడు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరుకాలేదు. గతంలో వసంత వెంకట కృష్ణప్రసాద్ ఇన్‌చార్జీలుగా నియమించుకున్న తన అనుచరులు అధికారం అడ్డుపెట్టుకుని అనేక మందిని మోసం చేశారు. మోసపోయిన బాధితులు పారిశ్రామిక వేత్తల సమావేశంలో నిలదీయాలని సమావేశం జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. బాధితుల విషయం ముందుగా తెలుసుకున్న వసంత పోలీసులను ఆశ్రయించాడు. ఆత్మీయ సమావేశం స్థలానికి రెండు వాహనాల్లో చేరుకున్న పోలీసులు బాధితుల విషయం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల సూచనలతో సమావేశానికి హాజరు కాకుండానే వసంత నేరుగా జి.కొండూరు మండలంలో ప్రచారానికి వెళ్లారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన పారిశ్రామిక వేత్తలు రాత్రి 7.30 గంటల వరకు వేచి చూసి వెనుతిరిగారు. వసంత పారిపోయారని అక్కడి వారు చర్చించుకున్నారు.